www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 14 నవంబర్ 2023



రాష్ట్రంలో కరువు విలయతాండవం : సోమిరెడ్డి

ప్రజాశక్తి -నెల్లూరు సిటీ

రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా కరువు తాండవిస్తున్న ప్రభుత్వానికి చీమకు ట్టినట్టు లేదని మాజీమంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. నెల్లూరులో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రంలో 470 కరువు మండ లాలు ఉంటే 103 మండ లాలను ప్రభుత్వం ప్రకటిం చిందన్నారు. డెబ్బై ఏళ్ల తర్వాత అక్టోబర్‌లో లోటు వర్షపాతం నమోదైం దన్నారు. సేద్యం తగ్గిపో యిందని, ఇతర పంటలు వేయడం లేదన్నారు.

సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, టిడిపి నేత

'ఐఎబి'పై కరువు నీడ..!

- 36 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు
- చినుకు పడితేనే భవిత
- సోమశిలలో 29.859 టిఎంసిలు
- కండలేరుకు 8టిఎంసిలు కావాలి

సింహపురిలో కరువు పరిస్థితులు కనిపిస్తున్నాయి. 36 మండలాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాల కోసం రైతులు, ప్రజలు ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం సామశిల, కండలేరు ప్రాజెక్టుల్లోని నీటి నిల్వల ఆధారంగా ఏయే ప్రాంతాలకు నీరు విడుదల చేయాలనే విషయమై నేడు ఇరిగేషన్ అడ్వయిజరీ బోర్డు (ఐఎబి) సమావేశం నిర్వహిం చనున్నారు. ఉదయం 10.30 గంటలకు జెడ్‌పి సమావేశ మందిరంలో ఏర్పాటు చేశారు. సోమశిల జలాశయంలో ప్రస్తుతం 29.859 టిఎంసిల నీటి నిల్వలున్నాయి. ఇందులో కేవలం 7.359 టిఎంసిలకు, కండలేరులో ఉన్న 11.311 టిఎంసిల్లో ఎకరానికి నీరు ఇవ్వడానికి అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. నేడు జరిగే ఐఎబిలో అధికారులె ఎలాంటి నిర్ణయం తీసుకుంటారోననే రైతులు ఉత్కంఠంగా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :సింహపురిలో కరువు పరిస్థితులు నెలకొన్నాయి. అక్టోబర్, సెప్టెంబర్, నవంబర్‌లలో కురవాల్సిన స్థాయిలో వర్షాలు రాలేదు. దీంతో సోమశిల, కండలేరు జలాశయాల్లో నీటి మట్టం భారీగా పడిపోయింది. ఇదే సమయంలో భూగర్భ జలాలు అడుగంటాయి. మెట్ట ప్రాంతాల్లో పొగాకు, మొక్కజొన్న, నిమ్మ, పత్తి పంటలు ఎండిపోతున్నాయి. ప్రభుత్వం రైతులను ఆదుకోవడం లేదు. జిల్లాలోని ఆత్మకూరు,. వింజమూరు, ఎఎస్‌పేట, కనిగిరి, దుత్త లూరు, సీతారామపురం, వలేటివారిపాళెం, మండ లాల్లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. వర్షాలు ఆశించిన స్థాయిలో ఇప్పటి వరకు రాలేదు. జిల్లాలో సాధారణ వర్షపాతం 1080 మిల్లీమీటర్లు, 38 మండలాల్లో 13 మండలాల్లో సాధారణ వర్షపాతం నమోదైంది. వలేటివారిపాళెంలో -66.9 శాతం , వింజమూరు -68. శాతం, వరికుంటపాడు -78.8 తీవ్రమైన పరిస్థితులున్నాయి. దాదాపు 36 మండలల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి. కేవలం రెండు మండలాల్లో మాత్రమే కందుకూరు, ఉలవపాడులో మాత్రమే ఎక్సెస్ వర్షపాతం నమోదైంది. జూన్, జులైలలో కొంత వర్షం కదురు స్తుంది ఆశపడ్డారు. ఈ ఏడాది ఆశించిన స్థాయిలో వర్షాలు రాలేదు. ఈ ఏడాది ఆ పరిస్థితి రాలేదు.

సోమశిలలో 66,233 ఎకరాలే..!

సోమశిల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 78 టిఎంసిలు. ప్రతేడాది తొలిపంటకు 55 టిఎంసిలు కేటాయించి, అందులో 5.51 లక్షల ఎకరాలు సాగుచేస్తారు. సోమశిల ప్రాజెక్టులో ప్రస్తుతం ఉన్న నీటి నిల్వల ఆధారంగా కేవలం 66,233 మాత్రమే నీరు ఇవ్వగలమని ఇరిగేషన్ అధికారులు నివేదిక తయారు చేశారు. ప్రస్తుతం సోమశిలలో 29.859 టిఎంసిలు నీటి నిల్వలున్నాయి. 125 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుంది. ఇందులో అవసరాల కోసం డెడ్ స్టోరేజ్ (-)7.500, కండలేరు జలాశయం నీటి అవసరాలకు (-) 5. 000, రాళ్లపాడు ప్రాజెక్టుకు (-)1.500, జలాశయంలో నీటి ఆవిరి రూపంలో (-) 3.000, నెల్లూరు కార్పొరేషన్, కావలి, అల్లూరు, తాగునీటి అవసరాల కోసం (-)7.500 టిఎంసిలు అవసరం అవుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రత్యేక అవసరాల కోసం (-)24.500 టిఎంసిలు ఖర్చు చేస్తారు. మిగిలింది కేవలం 5.359 టిఎంసిలు మాత్రమే. దీంతో కేవలం 66,233 ఎకరాలకు మాత్రమే సాగునీరు ఇవ్వడానికి సాధ్యమ వుతుందని అధికారులు నివేదిక తయారుచేశారు. ఈ విషయమై ఐఎబిలో చర్చించాల్సి ఉంటుంది.

కండలేరుకు 8 టిఎంసీలు కావాలి..!

కండలేరు ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 68 టిఎంసిలు, ఇక్కడ నుంచి చెన్నయ్ తాగునీటి అవసరాల కోసం 5 టిఎంసిలు కేటాయిస్తారు. ఈ ప్రాజెక్టు కింద సుమారు 2.45 లక్షల ఎకరాలు సాగు చేస్తారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవు. ప్రస్తుతం 11.311 టిఎంసిలు ప్రాజెక్టులో ఉన్నాయి. ఇందులో నవంబర్, డిసెంబర్‌లలో ఇన్‌ఫ్లో 0.500 వస్తే, 11.811 టిఎంసిలు ఉంటాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇందులో డెడ్ స్టోరేజ్ 8.400, లైవ్ స్టోరేజ్ 3.411 టిఎంసిలు, చెన్నయ్ తాగునీటి కోసం 5. టిఎంసిలు, రాపూరు, పొదలకూరు, వెంకటగిరి, సూళ్లూరుపేట, గూడూరు, శ్రీకాళహస్తి, తిరుపతి తాగునీటి అవసరాలు, చెరువులకు నీటి కోసం 3. టిఎంసిలు, ఆవిరి 1.2 టిఎంసిలు, లోయర్ రైపేరియన్ హక్కుల కోసం 0.438,, పరిశ్రమలకు 1.250 టిఎంసిలు. మొత్తం 10.888 టిఎంసిలు. ప్రస్తుత పరిస్థితుల్లో (-) 7.477 టిఎంసిల నీటి కొరత ఉందని, ఇతర ప్రాజెక్టుల నుంచి కనీసం 8 టిఎంసిలు అవసరం ఉందని అదికారులు లెక్కలు తీశారు. ఎకరానికి నీరు ఇవ్వడానికి అవకాశం లేదు. సోమశిలలోనూ, కండలేరు నీటి నిల్వలు కనిపించడం లేదు. అధికారులు నేడు జరిగే ఐఎబి సమా వేశంలో ఏలాంటి నిర్ణయాలు తీసుకుంటారోననే అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయాలి

సిపిఎం జిల్లా కమిటీ పిలుపు

ప్రజాశక్తి-నెల్లూరు : సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15న విజయవాడలో నిర్వహించతలపెట్టిన ప్రజా రక్షణ భేరి కార్యక్రమానికి జిల్లా నుంచి అధిక సంఖ్యలో సిపిఎం, దాని అనుబంధ సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు, కార్మికులు హాజరై విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ మేరకు సిపిఎం నగర, రూరల్ కమిటీ కార్యదర్శులు కత్తి శ్రీనివాసులు, బత్తల క్రిష్ణయ్య ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్రాంతాల నుంచి సిపిఎం రాష్ట్ర కమిటీ సూచనల మేరకు ప్రజారక్షణ భేరీ పేరుతో బస్సు యాత్రలు విజయవంతంగా పూర్తి చేసుకుని విజయవాడకు చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో బుధవారం బిఆర్‌టిఎస్ రోడ్డు ,ఫుడ్ జంక్షన్ నుంచి భార్యీ ర్యాలీ ఉంటుందన్నారు. అనంతరం ర్యాలీ అజిత్ సింగ్ నగర్ ప్రాంతంలోని ఎంబి స్టేడియం (మాకినేని బసవ పున్నయ్య స్టేడియం) చేరు కుంటుందన్నారు. అనంతరం భారీ బహిరంగ సభ ఉంటుందన్నారు. అసమానతల్లేని రాష్ట్రం కావాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం ఉచితవిద్య ,వైద్యం, ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించాలని, వ్యవసాయం ,ప్రాజెక్టులు, పరిశ్రమలు అభివద్ధి, నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని, కార్మికులకు కనీస వేతనంగా రూ.26 వేలు అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఉద్యోగులకు చేసిన హామీ మేరకు ఒపిఎస్ విధానం అమలు చేయాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని, సామాజిక వర్గాలకు రిజర్వేషన్లు తదితర సమస్యలన్నీ , విద్యుత్ ఛార్జీలు ,ఇంటి పన్నులు ,రిజిస్ట్రేషన్ చార్జీలు, బస్ చార్జీలు తగ్గించాలని, రోడ్లు, డ్రైనేజీ, దోమలు సమస్యలు పరిష్కరించాలని ఈ బహిరంగ సభ నుంచి ప్రభుత్వాని డిమాండ్ చేయునున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభలో సిపిఎం ఆల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి , సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బివి .రాఘవులు , రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు ,పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పాల్గొని ప్రసంగించనున్నట్లు తెలిపారు.

'ప్రజారక్షణ భేరి' సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కందుకూరులో పోస్టర్ ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి -కందుకూరు

అసమానతలు లేని అభివద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా రక్షణ బేరి యాత్ర ముగింపు సందర్భంగా నవంబర్ 15న విజయవాడలో జరిగే భారీ బహిరంగ సభ, ర్యాలీని జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం సుందరయ్య భవన్‌లో వాల్ పోస్టర్‌ను సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముప్పరాజు కోటయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎపి ద్రోహం చేసిందని పేర్కొన్నారు. ప్రత్యేక హోదా ఇస్తానని హామీనిచ్చి మోసం చేసిందన్నారు. రామాయపట్నంలో మేజర్ పోర్టు నిర్మిస్తానని మైనర్ పోర్టు నిర్మిస్తున్నారన్నారు. రాజధాని నిర్మాణం పక్కన పెట్టేశారన్నారు. ఇలా అన్ని విధాలుగా బిజెపి రాష్ట్రానికి అన్యాయం చేసిందన్నారు. సిపిఎం గుడ్లూరు ఉలవపాడు మండల కార్యదర్శులు జి వెంకటేశ్వర్లు, జి వి బి కుమార్, మండల నాయకులు దువ్వూరి జాన్, కుంచాల అనిల్ కుమార్, మిట్టనోసల సుభాను పాల్గొన్నారు.

గుడ్లూరు : అసమానతలు లేని అభివద్ధి కోసం సిపిఎం ప్రజ రక్షణ బేరి యాత్ర ముగింపు సందర్భంగా 15న విజయవాడలో భారీ బహిరంగ సభ ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ సోమవారం నాడు గుడ్లూరులో సిపిఎం ఆధ్వర్యంలో బహిరంగ సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ద్రోహం చేసిందన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్న అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి, జనసేన ఆంధ్ర రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న కూడా బిజెపిని ప్రశ్నించకపోవడం శోచనీయమన్నారు. సిపిఎం నాయకులు కొట్టే వెంకయ్య ఎం సుభాన్ జి రాజేష్ జి జాషువా మన్యం సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కందుకూరు : నవంబర్ 15న జరిగే ప్రజా రక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయాలని కందుకూరు సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. సిపిఎం సీనియర్ నాయకులు ముప్పరాజు కోటయ్య గారు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎస్కె గౌస్సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు ఎ ఎస్.కె మున్వర్ సుల్తానా టి వెంకట్రావు ఎస్కె మల్లికా ఎం పద్మ డిఎం రాయుడు పాల్గొన్నారు.

గుడ్లూరులో..

మాట్లాడుతున్న నాయకులు

అస్తవ్యస్తంగా బిజెపి పాలన

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : బిజెపి పాలనలో దేశ పరిస్థితులు అస్తవ్యస్తంగా మారాయని ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా విమర్శించారు. ఈ నెల 15వ తేదీ ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని నరకూరు సెంటర్లోనే జెక్కా వెంకయ్య స్మారక సిఐటియు కార్యాలయంలో నరుకూరు సెంటర్ ఆటో యూనియన్ అధ్యక్షులు నాశీన పరశురామయ్య అధ్యక్షతన ఆటో యూనియన్ సమావేశం జరిగింది. రాజా పాల్గొని కరపత్రాలు ఆవిష్కరించారు. అన ంతరం మాట్లాడుతూ సిపిఎం తలపెట్టిన ప్రజారక్షణ బేరి చలో విజయ వాడ నవంబర్ 15 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. దేశంలో రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు ప్రజలను కలవరిపరుస్తున్నాయన్నారు.ఆటో యూనియన్ కమిటీ సభ్యులు శేషయ్య, గోపి, గణేష్, దయాకర్, భాస్కర్, లక్ష్మయ్య బాషా, కనకయ్య, సీను, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల కార్యదర్శి వెంకట శేషయ్య ఉన్నారు.

వేగూరు రమణమ్మ

వేగూరు రమణమ్మ భౌతికకాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం నాయకులు, ఇన్‌సెట్లో రమణమ్మ (ఫైల్)

సిపిఎం నాయకులు 'వేగూరు'కు మాతృవియోగం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

తోటపల్లిగూడూరు మండలం (నరుకూరు) సిపిఎం కార్యదర్శి వేగూరు వెంకయ్యకు మాత వియోగం కలిగింది. అయన తల్లి వేగూరు రమణమ్మ (85) ఈ నెల 11న మతి చెందారు. రమణమ్మ భౌతిక ఖాయాన్ని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం మోహన్ రావు, ఆటో కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మారుబోయిన రాజా, గోగుల శ్రీనివాసులు, దయాకర్, ఆలూరు తిరుపాలు, ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య, కాల్తిరెడ్డి రవణమ్మ, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ మధు సూదనమ్మ, మండల కమిటీ సభ్యులు లక్ష్మయ్య, బండి శౌరి, మస్తానయ్య, టిడిపి, వైసిపి నాయకులు తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు. రమణమ్మ అంతిమ యాత్రలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నెల్లూరులో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-నెల్లూరు : దీపావళి పండుగ రోజు నగరంలోని చిల్డ్రన్స్ పార్కు సమీపంలో అగ్నిప్రమాదం జరిగింది. దీపావళిని పురస్కరించుకొని ఆ ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు టపాసులు కాల్చుకుంటూ సంతోషంగా ఉన్నారు. తారాజువ్వ ఒకటి చిల్డ్రన్స్ పార్కు సమీపంలో నూతనంగా నిర్మిస్తున్న భవనం నుంచి సిమెంటు, దుమ్ము వంటి వ్యర్థాలు పక్కన ఉన్న నివాసాలపై పడకుండా ఉండేందుకు రక్షణగా ఏర్పాటు చేసిన తెరలో చిక్కుకుంది. దీంతో తెర పూర్తిగా దగ్ధమైంది. చుట్టుప్రక్కల వారు అగ్ని మాపక శాఖకు సమాచారం అందజేయడంతో హుటాహుటిన ఘటానా స్థలానికి ఫైర్ సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

బలవంతపు భూ సేకరణ

ఆంగ్లేయుల క్రూరత్వాన్ని తలపిస్తోంది..!

రామయపట్నం పోర్టు బాధితుల సంక్షేమ సంఘం ఘాటు విమర్శ

ప్రజాశక్తి- కందుకూరు : రామాయపట్నం పోర్టుకు అనుబంధంగా పారిశ్రామిక హబ్ కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బలవంతపు భూసేకరణ బ్రిటీష్ ప్రభుత్వం భారత ప్రజలపై అమలు జరిపిన క్రూరత్వంలా ఉందంటూ పోర్టు బాధితుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రభుత్వ చర్యలను తీవ్రంగా ఖండించింది. సోమవారం కందుకూరు సుందరయ్య భవన్‌లో జరిగిన ప్రెస్‌మీట్‌లో పోర్టు బాధితుల సంక్షేమ సంఘం నాయకులు,యన్ వెంకటేశ్వర్లు ఇ రు వూరు బ్రహ్మయ్య, పొ టె ళ్ళ మురళి, ఉపేంద్ర, జి.వెంకటేశ్వర్లు , జివిబి కుమార్ ఎస్ఎ గౌస్ మాట్లాడారు. పోర్టుకు అనుబంధంగా పరిశ్రమల ఏర్పాటుకు చేవూరు, రావూరు, ఏలూరు పాడు గ్రామాల్లో 5,200 భూమిని సేకరించడానికి నోట ిఫికేషన్ విడుదల చేశారన్నారు. ఈ నోటిఫికేషన్‌లో భూమి ఇచ్చిన రైతులకు తగిన పరిహారం ఇస్తామని గానీ, భూమి మీద ఆధార పడి జీవించే వ్యవసాయ కూలీల జీవనాధారానికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, భరోసా ఇవ్వడం గానీ ప్రభుత్వ ప్రకటనలో లేక పోవడం శోచనీ యమన్నారు. అధికారులు ఏర్పాటు చేసిన గ్రామసభలలో ప్రజలందరూ ముక్త కంఠంతో పరిశ్రమల కోసం తామ తమ భూములు ఇ వ్వ లేము. ఇ స్తే మా జీవ నాధారం కోల్పోతాము అని తెలియ జేశారన్నారు. కలెక్టర్‌కు కూడా స్పందనలో అర్జీ ఇచ్చారు. అయినా కూడా ప్రజల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా అత్యంత కర్కశంగా, నిర్బంధంగా వ్యవహరించడం సరికాదన్నారు. మీరు భూములు ఇ వ్వ కుంటే భూములు లాక్కొంటాం. మేమే ధర నిర్ణయిస్తాం. మీ అకౌంట్ లో డబ్బులు వేస్తాం.. అంటూ అధికారులు హెచ్చరికలు జారీ చేస్తూ, రైతులను భయాందోళనకు గురిచేయడం ఆనాటి స్వాతంత్ర సంగ్రామంలో ఆంగ్లేయులు భారత ప్రజా నీకం పై అమలు జరిపిన అణచి వేత ధోరణిలా ఉందన్నారు.

2013 చట్టంలో ఏముంది..
2018 చట్టం చెప్పేదేమిటి..

2013చట్టంలో 70శాతం ప్రజల ఆమోదంతో భూములు తీసుకోవాలి. చట్టం ప్రకారం రైతులకు తగిన పరిహారం చెల్లించాలి. ఆ భూమి మీద బతికే కూలీలకు ముందుగా జీవనాధారం చూపించి భూ సేకరణ చేయండి.. అని చట్టం చెబు తుందని.. ఆ నాయకులు పేర్కొన్నారు. కానీ చట్టాన్ని అధికారులు ధిక్కరిస్తు న్నారన్నారు. 2018చట్టంలో సమగ్ర సామాజిక ప్రభావ అంచనా చట్టం (ఎస్ఐఎ) ఆధారంగా భూములు ఇచ్చిన రైతులకు, ఆ భూమి మీద బతికే కూలీలకు ముందుగా పారితోషికం ఇచ్చిన వారికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు తీసుకోవాలని అని చెబుతుంటే.. దీనిని తుంగలో తొక్కి బలవంతంగా భూములు తీసుకోవడానికి తీవ్రంగా ప్రయత్నం చేయడం నేరమని తెలిపారు. 2018చట్టంలో ఎస్‌యల్ఎ తొలగించి అమలు చేయడం అంటే సామాజిక న్యాయానికి, సమానత్వానికి, పొడవడమే, వారిని ఎదురు దెబ్బ తీయడమేనన్నారు.

బలవంతపు భూ సేకరణతో రైతులకు తీవ్ర నష్టం

చేవూరు, రావూరు, ఏలూరుపాడు గ్రామాల్లో సుమారు 12, 000వేల మంది జీవనాధారం కోల్పోతారని నాయకులు తెలిపారు. ఆ భూమి మీద జీవించే 6వేల మంది కూలీలు బతుకు దుర్భరమ వుతుందన్నారు. భూ సేకరణ ప్రకటనలో వారి ఊసే లేదన్నారు. ఇప్పటికైనా ప్రజల సంక్షేమం కోసం 2013చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు (ఫైల్)

నెల్లూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నిర్వాసితులు(ఫైల్)

ప్రభుత్వ చర్యలతో నష్ట పోయిన నిర్వాసితులు

పోర్టు రోడ్డు కోసం 14మంది దళిత రైతులు 2ఎ కరాలు, రైల్వే ట్రాక్ కోసం రాపూరు దళితులు 12 ఎకరాలు ఇస్తే భూములకు నష్ట పరిహారం చెల్లించలేదని వారు తెఇపారు. ధర నిర్ణ యించే టపుడు భూమిని 6 రకాలుగా విభజించి, లెక్క కట్టాలని 2013చట్టం చెబుతుందన్నారు. కానీ మాగాణి బిమెట్టగా విభజించి ధర నిర్ణ యం చేయడం వల్ల, పండ్ల తోట రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారన్నారు. ఆవుల వారి పాలెం, మొండి వారి పాలెం, క ర్లపాలేం, లో 851ఎ కరా భూ సేకరణ వల్ల నిర్వాసితులు 250కోట్లు నష్ట పోయారన్నారు. ఇప్పటికైనా నిర్వాసితులకు రావాల్సిన పరిహారం వెంటనే చెల్లించాలని, లేకుంటే ప్రజా ఆందోళన చేపడ తామని నాయకులు హెచ్చరించారు. ప్రజల సంక్షేమం దృష్ట్యాయ బలవంతంగా భూములు తీసుకోవడం విరమించు కావాలని పోర్టు బాధితుల సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.

టిడిపికి అండగా నిలవండి : ఇంటూరి

ప్రజాశక్తి-కందుకూరు :వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఒటు వేస్తే సమస్యలన్నీ తీరిపోతాయని, అందుకోసం టిడిపికి ప్రజలు అండగా నిలబడాలని కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు కోరారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని కందుకూరు పట్టణంలోని 13వ వార్డులో శ్రీనగర్ కాలనీ -2, శ్రీరామ్ నగర్ కాలనీలో సోమవారం నిర్వహించారు. నాగేశ్వరరావు ఇంటింటికి తిరుగుతూ టిడిపి మినీ మేనిఫెస్టో కు సంబంధించిన కరపత్రాలను పంచారు. ఇంటూరి నాగేశ్వరరావు స్థానికులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల సొమ్ము దోచుకుంటున్న వైనాన్ని అందరూ గుర్తించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శీను, వార్డు అధ్యక్షులు యల్లంటి మాల్యాద్రి, స్థానిక నాయకులు, కనకరాజు భూసి రాజ ,జక్కుల రవి,ప్రసాద్, వెంకటరావు, దార్ల శ్రీను, గెంటినపల్లి బలరాం, లక్ష్మయ్య, చరణ్, సాయి, వరప్రసాద్, లోకేష్, విశాక్, పెద్దకత్తుల రవి, కిషోర్, బాబి,అభి, గోపి, భాబ్జి, మాధవ ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో
యువకుడికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి-గుడ్లూరు : రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని పోట్లూరు దగ్గర తెట్టు- గుడ్లూరు రహదారిలో సోమవారం జరిగింది. గాయపడిన యువకుడిని కావలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలిం చారు. గుడ్లూరు మండలం అడవి రాజుపాలెం గ్రామానికి చెందిన గౌడ పేరు రాహుల్ ద్విచక్ర వాహనంపై కావలి నుంచి తెట్టు మీదగా గుడ్లూరు వెళు ్తండగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ సంఘటన జరిగింది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పేదలకు రగ్గులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు :శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో సోమవారం కీ.శే.కాళిదాసు భారతి జయంతి సందర్భంగా వారి కుమార్తెలు సురేఖ, గీతా గార్ల సహకారంతో పట్టణంలోని యాచకులకు, దివ్యాంగులుకు ఉలెన్ రగ్గులు పంపిణీ చేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు. అదేవిధంగా శ్రీ రామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ కందు కూరు వారి అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా సోమవారం లిబత్తిని నాగేశ్వరరావు, మాధవి లత దంపతుల మనవరాలు బత్తిని విష్ణు చైతన్య, సాయి కుమారి, దంపతుల కుమార్తె సౌమిక పుట్టినరోజు సంద ర్భంగా స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల ఆశ్రమంలోని పిల్లలకు, మధిర ఆదరణ అనాధ వద్ధాశ్రమంలో ఉన్న వారికి మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు.

బుచ్చిరెడ్డిపాలెం సిఐ హఠాన్మరణం

ప్రజాశక్తి-నెల్లూరు :బుచ్చిరెడ్డిపాళెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.రామారావు (55) గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. గుంటూరు జిల్లా మన్నన గ్రామానికి చెందిన ఆయన బుచ్చి సిఐగా పనిచేస్తున్నారు. ఆదివారం స్వల్ప అస్వస్థతకు గురికావడంతో చికిత్స నిమిత్తం నగరంలోని ఓ ప్రయివేట్ వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో వైద్యులు సిఐ రామారావుకు చికిత్సలు అందజేసినప్పటికీ ఫలితం లేదు. రామారావు మృత దేహాన్ని గుంటూరు జిల్లా మన్నన గ్రామానికి కుటుంబ సభ్యులు తరలించారు. సిఐ మృతి సమాచారం తెలు సుకున్న ఎస్‌పి డాక్టర్ కె. తిరు మలేశ్వరరెడ్డి, అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ హిమవతి, పలువురు పోలీసులు సిఐ రామారావు మృతిపట్ల విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

సిఐ జి రామారావు (ఫైల్)

'ప్రకాశం'లో అంబరాన్నంటిన దీపావళి సంబరాలు

ప్రజాశక్తి-కందుకూరు : యాజమాన్య ప్రతిష్టకు నెలవై, వేలాదిమంది విద్యార్థులు, వారి కుటుంబాలకు ఆలంబనమైన ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ వసుధైక కుటుంబ వ్యవస్థగా అలరారుతోందని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య, టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ కే.విజయ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకొని ఆదివారం రాత్రి ప్రకాశం కుటుంబం కళాశాల హాస్టల్లో వేలాదిమంది విద్యార్థుల మధ్య యాజమాన్యం ఘనంగా వేడుక నిర్వహించింది. దాదాపు లక్ష రూపాయలు వెచ్చించి తెప్పించిన వివిధ రకాల కాకర్స్ ను విద్యార్థులకు పంపిణీ చేశారు. కరెస్పాండెంట్ రామయ్య ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులు, విద్యార్థుల కేరింతల మధ్య దీపావళి సంబరాన్ని అంబ రాన్నంటేలా నిర్వహించారు. నూతనంగా ఏడాది మార్కెట్‌కు విడుదలైన అత్యంత ఖరీదైన షాట్స్ విద్యార్థులను కనువిందు చేసిందనికాలేజీ డైరెక్టర్, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ పేర్కొ న్నారు. కళాశాలలో పనిచేసే సిబ్బందికి ఒక్కొక్కరి కుటుంబానికి 100శాతం ప్రీమియం యాజమాన్యం చెల్లిస్తూ ఏడాదికి 2 లక్షల ఆరోగ్య బీమా వసుధైక కుటుం బాన్ని తలపిస్తోం దన్నారు. సిబ్బందిపై భారం పడకుండా పోస్ట్ ఆఫీస్‌లో అమ్మాయిలకు కలిపిస్తున్న సుకన్య పథకాన్ని అందజేయడం గర్వకారణంగా ఉందని శ్రీకాంత్ అభివర్ణించారు. గ్రామీణ ప్రాంతంలో నెలకొల్పిన ప్రకాశం విద్యార్థుల సంక్షేమ దష్ట్యా 100శాతం ఉద్యోగ కల్పన లక్ష్యంగా పనిచేస్తుందని టెక్నికల్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ వెల్లడించారు. కాలేజీ ఎఒ వరపర్ల హరిబాబు, దాసరి కొండలరావు, మునియ్య, వార్డెన్లు, రజిని, సురేష్, అశ్విని, నరసమ్మ సంబరాల కార్యక్రమంలో జాగ్రత్తలు పర్యవేక్షించారని రామయ్య వివరించారు.

ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల దీపావళి సంబరాలు

జగనన్న ఇళ్ల అవినీతిపై విచారణ చేపట్టాలి

ప్రజాశక్తి-కావలి

చిరుజల్లులకే కూలిపోతున్న జగనన్న ఇళ్ల అవినీతిపై విజిలెన్స్ అధికారులు విచారణ జరిపి, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులను కఠినంగా శిక్షించాలని ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక డిమాండ్ చేసింది. స్థానిక "జర్నలిస్ట్ క్లబ్"లో జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో ఈ మేరకు డిమాండ్ చేశారు. ఈ పత్రికా విలేకరుల సమావేశంలో వేదిక కన్వీనర్ కరవది భాస్కర్, పసుపులేటి పెంచలయ్య, చింతాల వెంకటయ్య, జ్యోతిబాబురావు, కె.నాగరాజు, పొబ్బ సాయిబాబు, బలిజేపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని మాట్లాడారు. కరవది భాస్కర్ మాట్లాడుతూ అవినీతి పునాదులపై ఏర్పడ్డ జగనన్న మెగా లేఅవుట్, కాలిపోక నిలబడుతుందా అని ప్రశ్నించారు. స్థల సేకరణ పేరిట తన బినామీలతో తక్కువకు కొని దిలువ పెంచి ప్రభుత్వానికి అమ్మి ప్రభుత్వ ఖజానాను గండి కొట్టిన అవినీతి, లబ్ధిదారుల ఎంపిక లో అవినీతి, కాంట్రాక్టరుకు కట్టి పెట్టడంలో అవినీతి, నీటి పైపుల ఏర్పాటులో అవినీతి, క్యూరింగ్ పేరుతో ప్రయివేట్ ట్యాంకర్లకు బిల్లులు చేసుకోవడం అవినీతి, ఇసుక

మాట్లాడుతున్న ప్రజాస్వామిక హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు

అవినీతి, సిమెంటు రాయి అవినీతి, బినామీల పేరుతో లబ్ధిదారుల ఎంపిక అవినీతి ఇన్ని రకాల అవినీతితో ఏర్పడ్డ కాలనీ "జగనన్న ఇళ్లు" అని అన్నారు. సిపిఎం నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడు తూ ఇప్పుడు జరుగుతున్న నాసిరకపు నిర్మాణాలను తక్షణమే ఆపేయాలని డిమాండ్ చేశారు. జగనన్న ఇళ్ల నిర్మాణానికి ఇప్పుడు కేటాయిస్తున్న నిధులు సరిపోవని, లబ్ధిదారునికి 2సెంట్ల నివేశ స్థలం, కట్టుబడికి ఒక ఇంటికి రూ.5లక్షలు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. చింతాల వెంకటరావు (కాంగ్రెస్) మాట్లా

డుతూ జగనన్న ఇళ్లలో అవినీతి లేదని, ఇళ్ల నిర్మాణం నాసిరకంగా లేదని, ఏదో ఒక ఇల్లు పడిపోయిన దానికి రాద్ధాంతం చేయొద్దు అంటున్న ఎంఎల్ఎకు జగనన్న ఇళ్లలో కనీసం వారం రోజులపాటు కాపురం ఉండే దమ్ముందా అని సవాలు చేశారు. జ్యోతిబాబురావు (టిడిపి) మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణంలో అంతులేని అవినీతి చోటుచేసుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. జగనన్న ఇళ్ల పేదలకు కాదని ఎంఎల్ఎ, అధికారులు, కాంట్రాక్టర్లు జేబులు నింపుకోవడానికి మాత్రమే అని అన్నారు. టిడ్కో ఇళ్లను ఎగతాళి చేసిన వైసిపి నేతలు చిరుజల్లులకే కూలిపోతున్న జగనన్న ఇళ్లను ఏమనాలో వారే చెప్పాలన్నారు. దళిత, మైనార్టీల పథకాలను రద్దుచేసి, వారిని చావుదెబ్బ కొడుతున్నారని సామాజిక సాధికారిక యాత్రలు జరపడం విడ్డూరమని ఎద్దేవా చేశారు. బలిజేపల్లి వెంకటేశ్వర్లు (సిపిఐ) మాట్లాడుతూ జగనన్న ఇళ్లు ఇంత నాసిరకంగా నిర్మాణం అవుతుంటే ప్రభుత్వ కంట్రోల్, అధికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. హౌసింగ్ అధికారులే కాంట్రాక్టర్ల అవతారమెత్తి, అత్యంత నాసి రకమైన ఇళ్లను నిర్మాణం చేస్తున్నారన్నారు. జగనన్న ఇళ్లు నివాసానికి ఉపయోగపడని ఇళ్లు అని అన్నారు. పేదలకు ఇళ్ల నిర్మాణం పేరుతో పెద్దలు దోచుకుంటున్నారన్నారు. పొబ్బ సాయిబాబు (జనసేన) మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణం చూస్తుంటే పేదలంటే ఎంత చిన్నచూపో అర్థం అవుతుందన్నారు. చిరుజల్లులకే కూలిపోతుంటే విజిలెన్స్ అధికారులు నిద్ర నటించడం సరి కాదన్నారు. తమ పోరాటంలో లబ్ధిదారులు కలిసి రావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో దమ్ము దర్గాబాబు, కె.నాగరాజు, నారాయణ, సునీల్, వేణు, ఆజాం, హఫీజ్, తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నేతలను ఆహ్వానిస్తున్న టిడిపి నాయకులు

బిసిల అఖిలపక్ష సమావేశానికి ఆహ్వానం

ప్రజాశక్తి-ఉదయగిరి

17వ తేదీన జరిగే బిసిల అఖిలపక్ష సమావేశానికి సిపిఎం, జనసేన, బిజెపి పార్టీ నాయకులను సోమవారం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ ఆహ్వానించారు. జిల్లాలోని పలు పార్టీ నాయకులను ఆయన కలిసి బిసిల అఖిలపక్ష సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 17న నెల్లూరులోని మహేశ్వరి పరమేశ్వరి కళ్యాణమండపంలో జరిగే ఈ సమావేశం ఉదయం 10 గంటలకు జరుగుతుంద న్నారు. అందులో భాగంగా సిపిఎం, జనసేన, బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులను కలిసి ఆహ్వానించామ న్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, రాష్ట్ర సాధికార కమిటీ కన్వీనర్ పిఎల్ రావు, నెల్లూరు పార్లమెంట్ బిసిసెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల హరికృష్ణ, నెల్లూరు పార్లమెంట్ బిసిసెల్ అధికార ప్రతినిధి ఉప్పు భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ డి.ఆర్. విశ్వోదయ బాలల దినోత్సవ సాంస్కృతిక పోటీలు డాక్టర్ రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో జవహర్ భారతి ఎం.ఎం హాలులో ఆది, సోమవారాలలో ఘనంగా నిర్వహించారు. వక్తృత్వ పోటీలు, ఏకపాత్రాభినయాలు, గ్రూప్ డ్యాన్సులు జరిగాయి. చిన్నారులు పోటాపోటీగా ఏకపాత్రాభినయాలు, గ్రూప్ డ్యాన్సులతో అందరిని అలరించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఏకపాత్రాభినయాలు, కొందరు పురాణ పాత్రలు, మరికొందరు చారిత్రాత్మక పాత్రలు, స్వాతంత్ర్య సమరయోధుల, సంఘసంస్కర్తల సాక్షాత్కారం చేశారు. ఆయా పాత్రలలో వారు చూపిన అభినయం అందరిని విశేషంగా ఆకట్టుకున్నది. వక్తృత్వ పోటీలలో చక్కగా ఉపన్యసించిన విద్యార్థులు తమ ప్రతిభ చాటారు. కార్యక్రమాలు విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి, రామ్ సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహరరెడ్డి, డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, ఆర్గనైజర్ జ్యోతిశ్రీ పర్యవేక్షణలో జరిగాయి. న్యాయనిర్ణేతలుగా జె.కృష్ణప్రసాద్, నెల్లూరు రామకృష్ణ, లక్ష్మీ ప్రశాంతి, కోటేశ్వరప్రసాద్, అబ్దుల్, సిద్దిక్, ఎల్.ఎస్.శిరీష, టి.విశాలాక్షి వ్యవహరించారు. భార్గవ్, ఎం.శిరీష, అమరావతి, సతీష్‌సింగ్, తదితరులు సహకారం అందించారు.

గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు శాఖా గ్రంథాలయంలో నవంబర్ 14వ తేదీ నుండి 20వతేదీ వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్ ఓ.శ్రీనివాసరావు తెలిపారు. ఈ వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, పాటలు, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు 20వ తేదీ ముగింపు సమావేశంలో ముఖ్య అతిథులతో బహుమతి ప్రదానం ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం గ్రంథాలయ సేవలపై అవగాహన కల్పించడం, అధిక సంఖ్యలో గ్రంథాలయంలో సభ్యులుగా చేర్చడం, గ్రంథాలయాల అభివృద్ధికి దాతల సహకారం కోరడం, స్వాతంత్ర్య ఉద్యమ నాయకులను స్మరించుకోవడం అని తెలియజేశారు.

మహిళలకు చీరలు పంపిణీ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని బట్టేపాడు రోడ్డు మార్గంలో ఇటుకల బట్టీల వద్దనున్న మహిళలకు వైసిపి నాయకులు చీరలు పంపిణీ చేశారు. మాజీమంత్రి గౌతమ్‌రెడ్డి జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు చీరలు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సర్దార్, కౌన్సిలర్ శివకోటారెడ్డి, కామక్షయ్యనాయుడు, కోపోలు రమాదేవి, గంధ్ర వేణు, సయ్యద్ నౌషద్ బేగం, సయ్యద్ జమీర్ బాషా, కొండా వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ఉదయగిరి : మదర్ థెరిస్సా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ నందవరం జయసుధ నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. సోమవారం స్థానిక కావలి రోడ్ స్టేట్ బ్యాంక్ పక్కన మదర్ థెరిస్సా ఫౌండేషన్ నిర్వాహకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్‌పిటిసి లక్ష్మీసైని ప్రవీణ ఆశోక్ కుమార్ మాట్లాడుతూ పేదల కోసం నిరంతరం సేవా కార్యక్రమాలు చేపడుతున్న మదర్ థెరిస్సా ఫౌండేషన్ నిర్వాహకులను ఆయన అభినందించారు. సంస్థ నిర్వాహకురాలు నందవరం జయసుధ మాట్లాడుతూ ప్రతిరోజు మధ్యాహ్నం వికలాంగులకు పేదలకు వృద్ధులకు భోజన సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని ఆదివారం వారికి కావాల్సిన దుస్తులు ఇతర వస్తుసామగ్రి కూడా పంపిణీ చేసేందుకు పలువురు దాతల సహకారం అందిస్తూ ముందుకు వస్తున్నారని కొంతమంది నిరుపేదలను ఎంపిక చేసి దుప్పట్లు అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాస్టర్ మిషక్ ప్రశాంతి దంపతులు, విజయ రత్నం తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ భార్యకు కెఎస్ఎస్ పరామర్శ

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణంలోని జర్నలిస్ట్ మామిడాల సాయికుమార్ సతీమణి మానస ఆరోగ్యం సరిగా లేక చెన్నైయలోని ఒక ప్రయివేట్ హాస్పిటల్లో చికిత్స పొంది, గాయత్రి నగర్‌లోని వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న సందర్భంగా సోమవారం కెఎస్ఎస్ (కావ్య సంక్షేమ సేన) సభ్యులు ఆమను పరామర్శించారు. ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకున్నారు. జర్నలిస్టు పాటించి, మందులు సరైన సమయంలో తీసుకుంటూ త్వరగా కోలు కోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య, సీనియర్ నాయకులు తోకల వెంకటేశ్వర్లు, కెఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షులు సాదు శ్రీధర్, ఉపాధ్యక్షులు పసుపులేటి బాబురావు, పాలడుగు వెంకటేశ్వరరావు, వీరమహిళ వెంగళశెట్టి కళ్యాణి, పూజిత పాల్గొన్నారు.

సిఐ వెంకటేశ్వరరావుకు సత్కారం

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఐదేళ్ల బాధ్యతలు స్వీకరించిన బి. వెంకటేశ్వరరావు, ఎస్ఐ రంగనాథ్ గౌడ్‌లను కోవూరు వ్యాపార నిర్వహిస్తున్న రామోహ్ (ట్రేడర్స్) తదితర వ్యాపార సంస్థల అధినేతలు సోమవారం శాలువా, స్వీట్స్, బొకేలతో సత్కరించి సన్మానం చేశారు. ఈ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు రామోహ్ (ట్రేడర్స్) అధినేత అశోక్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేష్ కుమార్ లక్ష్మణ్, రమేష్ కుమార్, ఉత్తమూరి, నారాయణ్‌లాల్, కె. రమేష్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు టపాసులు పంపిణీ

ప్రజాశక్తి-కోవూరు : సంక్షేమ గృహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు దీపావళి పర్వదిన సందర్భంగా వారందరూ పండుగను ఉత్సాహంగా చేసుకునేందుకు కోవూరు పంచాయతీ వార్డు సభ్యులు అత్తిపల్లి అనూప్ రెడ్డి రూ.15 వేల విలువ చేసే టపాసులను అందజేశారు. ఆతరుకు సూర్యదేవరమానని ఎంపిడిఓ శ్రీహరి అన్నారు. కోవూరులోని సాంఘిక సంక్షేమ బీసీ వసతి గృహాల్లో చదువుతున్న 400 మంది విద్యార్థులకు ఈ పండుగ సందర్భంగా వారిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పర్వదిన సందర్భంగా వసతి గృహంలోని విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఇటువంటి మంచి కార్యక్రమం చేపట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థులు కూడా ఒక లక్ష్యాన్ని ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలను అనుగుణంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం కూడా ఇటు ప్రభుత్వ పాఠశాలలోనూ, అటు సంక్షేమ వసతి గృహాల్లోనూ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తున్నామని గుర్తుచేశారు. ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా ప్రస్తుత ప్రభుత్వ పాఠశాలలు నాడు-నేడు ద్వారా అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్నాయన్నారు. కార్యక్రమంలో సంక్షేమాధికారులు వెంకట్రావు, పద్మ, సుప్రజ, నాగభూషణ జ్యోతిరాణి, సంపత్ర ప్రసంగించారు. ఈ సందర్భంగా సంక్షేమాధికారులు దాత అనూప్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

ఆటో బోల్తా.. ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-కొడవలూరు : ఆటో బోల్తా పడి ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన మండలంలోని గండవరం సబ్ స్టేషన్ వద్ద జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకొంది. బోగోలు నుంచి ప్రయాణికులతో నెల్లూరు వెళుతున్న ఆటో ముందు వెళుతున్న ఆటోను తప్పించబోయి బోల్తా పడింది. ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న బోగోలు బందరపాలెం వీధికి చెందిన తంబి కన్నన్ సుందర్ రాజన్(68)కు ఎడమ కాలు మడిమ తెగిపోయింది హైవే మొబైల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎఎస్ఐ కబీర్ బాషా కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ దీపాల వెలుగులో శివాలయం

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని గాంధీపార్క్ సెంటర్లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించారు. మంగళవారం నుంచి కార్తీకమాసం ప్రారంభం దష్ట్యా ఆలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ చైర్మన్ బి. సురేష్ తెలిపారు.

యథేచ్ఛగా అలవి వలలతో చేపల వేట

ప్రజాశక్తి-అనంతసాగరం

మాట్లాడుతున్న మత్స్యకారులు

సోమశిల జలాశయంలో అధికారుల అండదండలతో నిషేధ అలవి వలలతో కొనసాగుతున్న మత్స్య వేటతో స్థానిక మత్స్యకారులు తమ జీవన ఉపాధి కోల్పోతున్నామని వాపోయారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలాశయంలో నిషేధ అలవి వలలతో వేట నిషేధమైనప్పటికి నిరంతరంగా అలవి వలల వేట నేటికీ కొనసాగుతోందన్నారు. అధికారులతో లోపాయికారి ఒప్పందంతో యథేచ్ఛగా చేపల వేట కొనసాగుతుందని దానికి నిదర్శనంగా ఇక్కడ స్థానిక మత్స్యకారుల ఆవేదనను అర్థం చేసుకోవచ్చు. నిషేధ అలవి వలలతో వేట కొనసాగిస్తే భవిష్యత్తు తరాలకు మత్స్య సంపద పూర్తిగా అంతరించి పోతుందని, మత్స్యకారుల భవిష్యత్తులో చేపలవేట మానుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతాయని వాపోయారు. ఇకనైనా అధికారులు స్పందించి సోమశిల జలాశయంలో కొనసాగుతున్న అలివివలలను నిషేధించాలని కోరారు.

15న ప్రత్యేక స్పందన

ప్రజాశక్తి-ఉదయగిరి : జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఆధ్వర్యంలో 15తేదీ బుధవారం ప్రత్యేక స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరిగే మండల స్థాయి స్పందన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా ఉన్నత అధికారులు పాల్గొంటారని, ప్రతి సమస్యపై అర్జీలను స్వీకరిస్తారని, ప్రజలు తమ సమస్యలను ఈ స్పందన కార్యక్రమం వేదికగా తమతమ సమస్యలను తెలుపగలరని అన్నారు.

అంత్యక్రియలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

సేవాతత్పరుడు, సాంఘిక ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత కంచి పరమేశ్వర్‌రెడ్డి తమ ట్రస్ట్ తరఫున ఆదివారం మూడు కుటుంబాలకు అంత్యక్రియల నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. మున్సిపల్ పరిధిలోని ముస్తాపురంకు చెందిన కొమ్మిన రమణమ్మ, లక్ష్మణరావుపల్లికి చెందిన అలుగుసాని పుల్లయ్య, 15వ వార్డుకు చెందిన వెల్లంపల్లి పెంచలయ్యలు మృతి చెందగా వారి కుటుంబసభ్యులకు ఒక్కో కుటుంబానికి రూ.10వేల వంతున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోపారం వెంకటరమణయ్య, వైసిపి నాయకులు రోహిం, టిడిపి నాయకులు పులిమి శైలజ, ట్రస్టుసభ్యులు యానాదిరెడ్డి తదితరులున్నారు.

15న విద్యుత్ అదాలత్

ప్రజాశక్తి-వివవలూరు

ప్రత్యేక విద్యుత్ అదాలత్ కార్యక్రమాన్ని 15వ తేదీ బుధవారం నిర్వహిస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.విజయ్ కుమార్ రెడ్డి ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కోవూరులోని కరెంట్ ఆఫీస్ వద్ద బుధవారం ఉదయం 11:30 నుండి మధ్యాహ్నం ఒకటిన్నర గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ వి.శ్రీనివాస ఆంజనేయ మూర్తి, కె రామ్మోహన్ రావు, ఎస్ ఎల్ అంజని కుమార్, జె ఈశ్వరయ్య తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగ పరుచుకోవాలని కోరారు.

'చలో విజయవాడ' జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కావలి రూరల్

నవంబర్ 15న విజయవాడలో నిర్వహించే ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రను జయప్రదం చేయాలని సిపిఎం నాయకులు పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను సోమవారం సిపిఎం కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ ఈ బహిరంగ సభలో సిపిఎం అల్ ఇండియా ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు ఎంఎ గఫూర్, ఎస్.పుణ్యవతి రాష్ట్ర నాయకులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ బహిరంగ సభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిపిఎం నాయకులు

విధానాలతో పాటు మన రాష్ట్రానికి రావాల్సిన విభజన హామీలను ప్రజలకు వివరిస్తారని తెలిపారు. ఈ బహిరంగ సభలో ప్రజలు, కార్మికులు, రైతులు, నిరుద్యోగులు, వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్‌కె అమీర్ బాషా, పసుపులేటి తిరుపాలు, కె చెన్నయ్య, పి.శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

జెవివి సన్నాహక సదస్సు

ప్రజాశక్తి-ఉదయగిరి

మాట్లాడుతున్న జెవివి నాయకులు

విద్యావ్యవస్థలో ఏ పద్ధతిలో విద్యార్థులకు విద్యను బోధించాలో అనే అంశంపై ఫిజిక్స్, బయాలజీ, సోషల్ ఉపాధ్యాయులకు సైన్స్ క్లాసులు బోధనపై సన్నాహక సమావేశం నిర్వహించినట్లు జెవివి నాయకులు తెలిపారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్ ఆవరణం జిల్లా కమిటీ సభ్యులు జెవివి సన్నాహక సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జెవివి రాష్ట్ర నాయకులు జి.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే ఉన్న ఈ విద్యా వ్యవస్థ ఏ పద్ధతిలో విద్యార్థులకు విద్యను బోధిస్తే వారి ప్రాపంచిక దృక్పథం శాస్త్రీయ దృక్పథానికి అనుకూలంగా ఉంటుందో అందరికీ తెలియజేయడానికి ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఫిజిక్స్, బయాలజీ, సోషల్ టీచర్లకు కొన్ని సైన్స్ క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే విద్యార్థులకు సైన్స్ అందుబాటులో ఉన్నందున ఇంకా ఆసక్తి కలిగే విధంగా చెప్పే బాగుంటుందన్నారు. మన చేతుల్లో ఉన్న మొబైల్, ఇంటర్నెట్ సౌకర్యం చాలా స్పీడ్‌గా మనకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. ఇది ఒక శాస్త్రీయ విజ్ఞానం ద్వారానే సాధ్యమైందన్నారు. అయితే ఇదే శాస్త్రీయ విజ్ఞానాన్ని వాడుకొని కొన్ని అశాస్త్రీయ భావజాలాన్ని అంతే స్పీడుగా రూపొందిస్తున్నారని తెలిపారు. ఇటీవల చంద్ర మండలానికి చంద్రయాన్‌ను విజయవంతంగా ప్రయోగించి చరిత్ర నెలకొల్పామన్నారు. మోడ్రన్ సైన్స్ ద్వారా రూపొందించి సైన్స్ ద్వారానే చంద్ర మండలానికి రాకెట్‌ను పంపించినట్లు తెలిపారు. కొందరు పురాతన కాలం నాటి వేదాలలో ఉన్న వాటిని ఉపయోగించి పంపించినట్లు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు రాసి విజయం సాధించడం మాత్రమే కాకుండా వాళ్ల నిత్య జీవితంలో కూడా ఈ సైన్సు వాడి ఎలా విజయం సాధించాలో చెప్పడమే ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మెత శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షు లు డాక్టర్ గౌస్ బాషా, జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ దస్తగిరి అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి, జెవివి నాయకులు గాజుల ఫరూక్ అలీ, మైనుద్దీన్, రంతా జానీ, తదితరులు పాల్గొన్నారు.

ఖాజాఅవేజ్‌కు ఉత్తమ విద్యార్థి అవార్డు

ప్రజాశక్తి-ఉదయగిరి

జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయులు, విద్యార్థులకు అవార్డు ప్రదానోత్సవంలో ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాషా చేతులమీదుగా ఉదయగిరికి చెందిన షేక్.ఖాజా అవేజ్ రాష్ట్ర ఉత్తమ ఉర్దూ విద్యార్థి అవార్డు అందుకున్నారు. ఉదయగిరిలోని దిలావర్ భాయ్ వీధికి చెందిన షేక్.ఖాజా అవేజ్ కడప జిల్లా ఇడుపులపాయలో ట్రిపుల్ ఐటి చదువుతున్నాడు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ఉత్తమ విద్యార్థుల ఎంపికలో ఉర్దూ విభాగం నుంచి ఉదయగిరికి చెందిన ఖాజా అవేజ్ ఎంపిక కావడం హర్షణీయమంటూ ఉదయ గిరి మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైతులకు సాగునీరు అందించండి..

మాట్లాడుతున్న నాయకులు

ప్రజాశక్తి-వివవలూరు

జిల్లాలో మొదటి పంట వరిసాగు చేసే రైతులకు సాగునీరు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తుళ్లూరు గోపాల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో సిఐటియు నాయకులతో రైతులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సోమశిల, కండలేరు జలాశయాలు, మిగిలిన ప్రాజెక్టులలో దాదాపు 45 టిఎంసీలు నీరున్నా అధికారులు క్రాప్ హాలిడే ప్రకటించినట్లు నీరు ఇవ్వలేమని చెప్పడం దారుణమన్నారు. గతంలో 26 టిఎంసీలతో మూడు లక్షల ఎకరాలు పండించిన ఘనత నెల్లూరు జిల్లాకు ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో కరువు తీవ్రంగా ఉన్న సమయంలో జలాశయాల్లో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజకీయాలకతీతంగా సీనియర్ రైతులు, విశ్లేషకులతో మాట్లాడి నిర్ణయం తీసుకోవాలన్నారు. రానున్న రోజుల్లో తుఫాను హెచ్చరికలు సైతం జారీ చేయగా కొంత నీరు తోడు అవుతుందన్నారు. మొదటి పంటకు నీరు ఇవ్వలేకపోతే ఆహార కొరత ఏర్పడుతుందన్నారు. జరగబోయే ఐఎబి సమావేశంలో వీటిపై చర్చించి తగిన నిర్ణయం తీసుకొని రైతులకు సాగునీరు అందించాలన్నారు. కార్యక్రమంలో అంకయ్య, సుబ్బయ్య, పావయ్య, సిఐటియు, సిపిఎం నాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-జలదంకి

సోమశిల జలాశయం నుండి నీరు విడుదల చేసి జిల్లా రైతాంగాన్ని కరువు భారి నుంచి కాపాడాలని ఏపి రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దమ్ము దర్గా బాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వేలమూరి శివ శేఖర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన జలదంకిలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలన్నారు. గ్రామాలలోని రైతులతో కమిటీలు ఏర్పాటు చేసి ప్రతి నీటి బొట్టును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంగళవారం నెల్లూరులో జరిగే సాగునీటి మండలి సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని సోమశిల జలాశయ నీటిని విడుదల చేసి రైతులు వరి పంట పండించుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

పాఠశాల గ్రౌండ్‌ను శుభ్రపరచిన వాకర్స్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిత్యం ఉదయం, సాయంత్రం, వాకింగ్, రన్నింగ్ తదితర వ్యాయామాలు చేస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో సోమవారం వాకింగ్ చేస్తున్న పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని వాకర్స్ అనుకున్నారు. వెంటనే వాకింగ్ కి వచ్చిన పలువురు పెద్దలు, వారి తోటి వచ్చిన పిల్లలు నడుం బిగించి పాఠశాలలోని పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం పరిశుభ్రపరిచారు. విలేసనతరశు వారానికి ఒకసారి ఈ ప్రాంతాన్ని శుభ్రం చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా వారిని పట్టణంలోని పలువురు అభినందించారు.

ఆర్‌టిసి ప్రత్యేక బస్సు సర్వీసులు



ప్రజాశక్తి-కావలి : కార్తీకమాసం సందర్భంగా ఎపిఎస్ ఆర్‌టిసి, కావలి డిపో నుండి ప్రఖ్యాత శైవక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపనున్నట్లు ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు తెలిపారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కార్తీకమాసంలో మహిళలు, అయ్యప్పభక్తులు పలు శివక్షేత్రాలలో పూజలు చేయాలని భావిస్తారని, వారి మనోభావాలకు అనుగుణంగా ఆర్‌టిసి అందుబాటు ధరల్లోనే, తక్కువ ఖర్చుతో రాష్ట్రంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రాలను దర్శించే అవకాశం కల్పిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మహిళలు, శివభక్తులు కోరిక మేరకు కార్తీకమాసంలో శ్రీనివాసులు ప్రీతిపాత్రమైన కార్తీక సోమవారం నాడు ఒకరోజున పంచారామాల దర్శనం అంటే ఐదు ప్రముఖ శైవక్షేత్రాలను దర్శించేటట్టు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు తెలిపారు. ఈ బస్సులు నవంబర్ 17వ తేదీ ఆదివారం రాత్రి 10గంటలకు కావలిలో బయల్దేరి సోమవారం అమరావతిలోని అమరా రామం, భీమవరంలోని సోమేశ్వరాలయం, పాలకొల్లులోని క్షీరారామం, సామర్లకోటలోని కొమరారామం దర్శించుకుని మంగళవారం ఉదయం 7గంటలకు కావలి చేరుతుంద న్నారు. ప్రతి నెల ఏర్పాటు చేస్తున్న అరుణాచలం గిరిప్రదక్షిణ బస్సు కావలిలో నవంబర్ 26వ తేదీ ఆదివారం ఉదయం 6గంటలకు బయల్దేరి తిరుపతి, విత్తూరు మీదుగా వేలూరులోని బంగారు దేవాలయం దర్శనం పిదప రాత్రి 10 గంటలకు అరుణాచలం చేరుతుందని, గిరిప్రదక్షిణ - దర్శనం పిదప ఉదయం 7 గంటలకు బయల్దేరి కావలికి సాయంత్రం 4 గంటలకు చేరుతుందని వివరించారు. కార్తీకపౌర్ణమి రద్దీ దృష్ట్యా లక్షలు తమ టికెట్లను ముందే రిజర్వేషన్ చేయించుకోవాలని అవసరమైతే అదనంగా బస్సులు నడుపుతామన్నారు. కార్తీక మాసంలో ప్రతిరోజూ ఉదయం కావలి నుండి శ్రీశైలంకు ప్రత్యేక బస్సు నడుపనున్నట్లు డియం శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కెబిఆర్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) ఎస్.కె.ఖాజా మొహిద్దీన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి.రవిప్రకాష్ తదితరులున్నారు.

మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
S.O.P.No.4/2023
1. కుంచాల మాల్యాద్రి
2. బచ్చు పద్మావతి - పిటిషనర్స్
ఎదిరి
ఎవరూ లేరు (Nil) - రెస్పాండెంట్స్
నోటీసు
ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునదేమనగా లేట్ కుంచాల కోటయ్య గారి భార్య నారాయణమ్మ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఉలవపాడు బ్రాంచ్‌లో డిపాజిట్ చేసి ఉన్న షెడ్యూలు డాలర్ టర్మ్ డిపాజిట్ బాండ్లు పొందుటకు వారసత్వ ధృవీకరణ పత్రము (Succession Certificate) మంజూరి కొరకు పిటిషనర్స్ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు వారసత్వ ధృవీకరణ పత్రము (Succession Certificate) ను పిటిషనర్స్‌కు మంజూరు చేయుటలో ఎవరికైన అభ్యంతరము ఉన్నయెడల తేది: 21-11-2023 న ఉదయం 10.30 నిమిషములకు పై కోర్టు వారి ఎదుట, స్వయం గాని లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై మీ యొక్క అభ్యంతరములను తెలుపుకోగలరు. లేనియెడల మీ వాదనలను విచారించకనే తగు ఉత్తర్వులు ఇవ్వబడును.
షెడ్యూలు
1. State Bank of India , Ulavapadu Branch, term Deposit, Account No. 36508326384, Amount Rs.1,00,000-00, Dt.02/02/2017, Maturity amount of Rs.1,23,144/-
2. State Bank of India , Ulavapadu Branch, term Deposit, Account No. 36508319989, Amount Rs.1,00,000-00, Dt.02/02/2017, Maturity amount of Rs.1,23,144/-
వాయిదా : 21-11-2023
పి.ఆర్.కె. మూర్తి
అడ్వకేట్, కందుకూరు

ఆర్డర్ 22 రూల్ 4 నోటీసు
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 112/2023
O.S.No. 17/2017
గోసుకుంట వరలక్ష్మి - పిటిషనర్ / వాది
Vs
నిడమనూరి కొండయ్య (డైడ్) & వగైరాలు - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
To,
R4. నిడమనూరి శ్రీనివాసులు, తండ్రి లేట్ కొండయ్య, తూర్పు మాచవరం రోడ్డు, 16వ వార్డు, కందుకూరు టౌన్ మరియు మునిసిపాలిటీ, SPSR నెల్లూరు జిల్లా.
పై నెంబరు పిటీషనులో పరిహారం కోరి నీ మీద పిటీషనర్ / వాది దాఖలు చేయించుటచే వలన నీవు స్వయంగా కానీ, నీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా కానీ సదరు పిటీషను విషయములను ప్రత్యుత్తరములు చెప్పగలందుకు తే20-11-2023 దీ వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి యెదుట హాజరై మీ సంజాయిషీ తెలుపుకో వలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కాని యెడల పై వర్తమానంపై దావా తీర్మానించబడును.
వాయిదా తేదీ: 20-11-2023
(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ బి.గోపాలకృష్ణ మూర్తి
వాది తరపు న్యాయవాది, కందుకూరు

సెక్షన్ 5 నోటీసు
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 110/2023
O.S.No. 17/2017
గోసుకుంట వరలక్ష్మి - పిటిషనర్ / వాది
Vs
నిడమనూరి కొండయ్య (డైడ్) & వగైరాలు - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
To,
R4. నిడమనూరి శ్రీనివాసులు, తండ్రి లేట్ కొండయ్య, తూర్పు మాచవరం రోడ్డు, 16వ వార్డు, కందుకూరు టౌన్ మరియు మునిసిపాలిటీ, SPSR నెల్లూరు జిల్లా.
పై నెంబరు పిటీషనులో పరిహారం కోరి నీ మీద పిటీషనర్ / వాది దాఖలు చేయించుటచే వలన నీవు స్వయంగా కానీ, నీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా కానీ సదరు పిటీషను విషయములను ప్రత్యుత్తరములు చెప్పగలందుకు తే20-11-2023 దీ వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి యెదుట హాజరై మీ సంజాయిషీ తెలుపుకో వలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కాని యెడల పై వర్తమానంపై దావా తీర్మానించబడును.
వాయిదా తేదీ: 20-11-2023
(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ బి.గోపాలకృష్ణ మూర్తి
వాది తరపు న్యాయవాది, కందుకూరు

ఆర్డర్ 22 రూల్ 9 నోటీసు
మహారాజశ్రీ కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
I.A.No. 111/2023
O.S.No. 17/2017
గోసుకుంట వరలక్ష్మి - పిటిషనర్ / వాది
Vs
నిడమనూరి కొండయ్య (డైడ్) & వగైరాలు - రెస్పాండెంట్స్ / ప్రతివాదులు
To,
R4. నిడమనూరి శ్రీనివాసులు, తండ్రి లేట్ కొండయ్య, తూర్పు మాచవరం రోడ్డు, 16వ వార్డు, కందుకూరు టౌన్ మరియు మునిసిపాలిటీ, SPSR నెల్లూరు జిల్లా.
పై నెంబరు పిటీషనులో పరిహారం కోరి నీ మీద పిటీషనర్ / వాది దాఖలు చేయించుటచే వలన నీవు స్వయంగా కానీ, నీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా కానీ సదరు పిటీషను విషయములను ప్రత్యుత్తరములు చెప్పగలందుకు తే20-11-2023 దీ వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన ఉదయం 10.30 గంటలకు పై కోర్టు వారి యెదుట హాజరై మీ సంజాయిషీ తెలుపుకో వలసినదిగా నిన్ను ఆదేశించడమైనది. పై తేదీ యందు మీరు హాజరు కాని యెడల పై వర్తమానంపై దావా తీర్మానించబడును.
వాయిదా తేదీ: 20-11-2023
(పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
శ్రీ బి.గోపాలకృష్ణ మూర్తి
వాది తరపు న్యాయవాది, కందుకూరు

దివి కొండయ్యకి నివాళి

ప్రజాశక్తి-కందుకూరు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు, మాజీ స్పీకర్ కీర్తిశేషులు దివి కొండయ్య చౌదరి 33వ వర్ధంతి సందర్భంగా కందుకూరు పట్టణం లోని కోటారెడ్డి నగర్ లో ఏర్పాటు చేసిన దివి కొండయ్య చౌదరి విగ్రహానికి పూలమాలవేసి కందుకూరు

నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు డాక్టర్ దివి శివరాం, కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు , నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే , ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య , బీసీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధుబాబు , ముస్లీం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ , తెలుగుయువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెజవాడ ప్రసాదు , మాజీ కౌన్సిలర్ మహర్షి శ్రీను , వడ్డెళ్ళ రవిచంద్ర , చుండూరి శ్రీను , షేక్ ఫిరోజ్ , ముప్పువరపు వేణు , మధిర మధు, ముచ్చు వేణు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

ఘనంగా దీపావళి సంబరాలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల వ్యాప్తంగా ప్రజలు దీపావళి సంబరాలను వైభవంగా చేసుకు న్నారు. ప్రతి ఇంటి ముందు దీపాలు వెలిగించి అమావాస్య చీకటి నుంచి తమ జీవితాల్లో వెలుగులు నింపాలని దేవునికి పూజలు చేశారు. పిల్లలు పెద్దలు ఇళ్లముందు దీపాలు వెలిగించి టపాకాయలు పేలుస్తూ ఘనంగా దీపావళి సంబరాలు జరుపు కున్నారు.

ప్రజాశక్తి-జలదంకి : దీపావళి వేడుకలను మండల ప్రజలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి మహిళలు అభ్యాంగ స్నానాలు నిర్వహించి లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు. దీపావళిని పురస్కరించుకొని ఉపవాస దీక్షలు, లక్ష్మీదేవి వ్రతాలు చేపట్టారు. సాయంత్రం ఇంటి ముంగిళ్లలో దీపాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బంధువులకు, స్నేహితులకు స్వీట్లు పంచిపెట్టి దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఉదయం నుంచి పిల్లలు, పెద్దలు బాణసంచా కాలుస్తూ ఆనందంగా గడిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో దీపావళి వేడుకలను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పట్టణంలో దీపావళి పండుగను ఆది, సోమవారాల్లో ఘనంగా నిర్వహించారు. పట్టణంలో చిన్న పెద్ద తేడా లేకుండా, ముఖ్యంగా మహిళలు ఘనంగా నిర్వహిం చారు. అధిక సంఖ్యలో టపాసులు కొనుగోలు చేసి ప్రతి ఇంట దీపాలు వెలిగించి ఆనంద ఉత్సవాల నడుమ ఘనంగా నిర్వహించారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని అన్ని గ్రామాలలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతి ఒక్కరి ఇంటిలో వెలుగులు నింపేందుకు ఇంటి ముంగిలిలో కొవ్వొత్తులు వెలిగించి వెలుగులు నింపారు. కుటుంబ సభ్యులతో కలిసి టపాకాయలు పేల్చి ఆనందంగా గడిపారు.

గిరిజనులను మోసగించిన వైసిపి

ప్రజాశక్తి-నెల్లూరు సిటీ

టిడిపి ప్రభుత్వంలో గిరిజనుల సంక్షేమానికి 16 పథకాలు అమలు చేసి వారి అభివద్ధికి దోహదపడిందని.. నేడు వైసిపి అధికారంలోకి రాగానే ఆ పథకాలను రద్దుచేసి వారికి తీవ్ర అన్యాయం చేసిందని టిడిపి పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో కీర్తిశేషులు నందమూరి తారక రామారావు ,నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో గిరిజనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.వారు సామాజికంగానూ, విద్యా పరంగానూ, ఆర్థికంగాను అభివద్ధి చెందేందుకు అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ ద్వారా నాడు తెలుగుదేశం ప్రభుత్వం ఎస్టీ కాలనీలలో పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్లు వేయడంతో పాటు అనేక మౌలిక వసతులు కల్పిస్తే ,నేడు వైసిపి ప్రభుత్వం ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు అన్నింటినీ దారి మళ్లించి ఎస్టీ కాలనీలలో ఒక్క రోడ్ వేసిన పాపాన పోలేదన్నారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్టీలకి సంబంధించి గత తెలుగుదేశం ప్రభుత్వం

మాట్లాడుతున్న చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి

హయాంలో అమలు చేస్తున్న దాదాపు 16 పథకాలను రద్దు చేసి,వారికి తీరని అన్యాయం చేసిందన్నారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అందరికీ ఇళ్ల నిర్మాణం కోసం రెండు లక్షలు ఇస్తే ఎస్సీ, ఎస్టీలకు మాత్రం అదనంగా రూ.50 వేలు కలిపి రూ.2.5 లక్షలు ఇచ్చిందన్నారు.నేడు వైసిపి ప్రభుత్వం అందరకీ ఇచ్చినట్లే రూ.1.80 లక్షలు మాత్రమే ఇచ్చిందని ఎస్సీ,ఎస్టీ లకు అదనంగా ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఇచ్చే అమౌంట్ పెంచాల్సినది పోయి తగ్గించిందన్నారు. ఇప్పుడు ఉన్న ధరలతో రూ.1.80 లక్షలతో ఇంటి నిర్మాణం సాధ్యమా అని ప్రశ్నించారు.ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నెల్లూరులో యానాదుల కోసం ప్రత్యేకంగా ఐటిడిఎ ప్రాజెక్టు నెలకొల్పి వారి సంక్షేమం కోసం అనేక పథకాలు చేపట్టారన్నారు.వైసిపి ప్రభుత్వం ఐటిడిఎ నిధులు కూడా దారి మళ్లించి ఆ ప్రాజక్టు కూడా నిర్వీర్యం చేశారని ధ్వజమెత్తారు.తెలుగుదేశం ప్రభుత్వం గిరిజన యువతకు 90 శాతం సబ్సిడీ తో రుణాలు ఇచ్చి లక్షలాది మందినీ ఆదుకోగా నేడు వైసిపి ప్రభుత్వం సబ్సిడీ రుణాలు పథకాన్ని ఎత్తివేసి ఒక్క గిరిజనుడు కైనా ఒక్క రుణం ఇవ్వలేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం గిరిజనులకు 50 సంవత్సరాలకే పెన్షన్ ఇవ్వడం తో పాటు వారి పిల్లల చదువు కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోనీ,పిల్లల పెళ్లిళ్ల కోసం గిరి పత్రికా కళ్యాణ పథకం లాంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేసిందన్నారు. టిడిపి ప్రభుత్వంలో ఏ విధంగా మేలు జరిగింది, నేడు వైసిపి ప్రభుత్వం లో జరిగిన అన్యాయాన్ని ప్రజలకు వివరించి చైతన్య పరచాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిలు జెన్నీ రమనయ్య,మొగిలి కళ్లయ్య, పీరిగల నవీన్, చలంచెర్ల సునీల్, కత్తి ఆదిశేషయ్య, ఎక్కోల్లు సుధాకర్, యాకసిరి వెంకట రమణమ్మ, తాళ్లూరి శశి కుమార్, గజ్జల చన్నకేశవ, కుడుముళ్ల గోపాల్, చెంబేటి కొట్టయ్య,. తదితరులు పాల్గొన్నారు.

నలిశెట్టిపై దాడి హేయం

నినాదాలు చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-నెల్లూరు అర్బన్

జనసేన ఆత్మకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి నలిశెట్టి శ్రీధర్ పై దాడిని జనసేన తరఫున తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది హేయమైన చర్య అని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు అన్నారు. సోమవారం శ్రీధర్ పై జరిగిన దాడికి నిరసనగా నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్ నుంచి విఆర్‌సి వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సుజయ్ బాబు మాట్లాడుతూ సంగం మండలంలోని దువ్వూరు ఇసుక రీచ్‌లో అక్రమాలు జరుగుతుంటే .. దానిని ప్రశ్నిస్తే దాడులు చేయడం బాధాకరం అన్నారు. ఇసుక రీచ్‌లో ఉన్న లారీలను అడ్డుకునేందుకు వెళ్తున్న సమయంలో .. మాట్లాడుకుందాం అని వైసీపీ నేతలు పిలిచి దాడి చేశారని దుయ్యబట్టారు. శ్రీధర్ పై దాడికి పాల్పడ్డ వైసీపీ రౌడీ మూకల పై వెంటనే చర్యలు తీసుకో వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ప్రజలకు రక్షణ లేకుండా పోతుందని విమర్శిం చారు. నాలుగున్నరేళ్లలో దౌర్జన్యాలు, దాడులు ఎక్కువయ్యా యన్నారు. ప్రజలకు ఇంట్లో నుంచి బయటకి వెళ్తే రక్షణ లేకుండా పోతుందని ఆరోపించారు. పోలీసులు కూడా అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతున్నారన్నారు. వెంటనే వైసీపీ రౌడీ మూకలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జనసేన అధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉదతం చేస్తామని హెచ్చరిం, చారు. నలిశెట్టి శ్రీధర్ మాట్లా డుతూ పెన్నా పరివాహక ప్రాంతాల్లో ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని, అధికారి కంగా అప్పారావుపాలెం , కోలగట్ల రీచ్ లో ఇసుక అక్రమ రవాణా జరుగు తుండటంతో తాను జనసైనికులుతో కలిసి గతంలోనే ధర్నా చేయడం జరిగిందన్నారు. దువ్వూరు రీచ్‌కు మాత్రం అధికారిక అనుమతి లేకపోయినప్పటికీ పది రోజుల నుంచి అక్కడ ఇసుక రవాణా జరుగుతుందని గ్రామస్తులు తమకు తెలియజేశారన్నారు. దీంతో తాము గ్రామంలో నుంచి ఇసుక రీచ్‌కు వెళ్తున్న క్రమంలో టి ప్పర్ లారీలు ఎదుర య్యాయని, డ్రైవర్ను పిలిచి వేబిల్లులు అడిగేమని , లేవని చెప్పారని .. ఎక్కడి నుంచి తరలిస్తున్నారని అడగడంతో పెన్నా నుంచి నెల్లూరుకు తరలిస్తు న్నామని చెప్పడం జరిగింద న్నారు. ఆ గ్రామ ఉపసర్పంచ్ ఆధ్వర్యంలో 50 మంది వైసీపీ నేతలు పూటుగా మద్యం సేవించి తనపై దాడి చేశారని ఆరోపించారు. వైసీపీ తాటాకు చప్పులకు తాము భయపడేది లేదని హెచ్చరించారు . వెంటనే ఇసుక అక్రమ రవాణాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొట్టె వెంకటేశ్వర్లు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, పెన్నా- కష్ణ డెల్టా రీజినల్ కో-ఆర్డినేటర్ కోల విజయలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జిల్లా అధికార ప్రతినిధి కారంపూడి కష్ణరెడ్డి, బొబ్బేపల్లి సురేష్, కోవూరు సమన్వయకర్త హరి రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-విడవలూరు

నవంబర్ 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారో త్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి టీ.నిరూప తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ 14న వారోత్సవాలు ప్రారంభమవుతాయని, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను సన్మానించు కొనుట, 17న కవి సమ్మేళనం, 18న విద్యా ర్థులకు చిత్రలేఖన పోటీలు, 19న మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు రంగవల్లి పోటీలు, 20న గ్రంథాలయ వారోత్సవాల ముగింపు ఉత్సవం, విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమం ఉంటాయన్నారు. మండల పరిధిలోని విద్యార్థులు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

కందుకూరులో ముడుపుకట్టు కార్యక్రమం

ప్రజాశక్తి-కందుకూరు: పట్టణంలోని పోతురాజు స్వామి గుడి వద్ద దేవుళ్లకు, దేవరలకు, ఆచార వంతులకు ముడుపులు కట్టు కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ దేవతల వారసత్వపు ధర్మకర్త దివి లింగయ్య నాయుడు, ఆచారాల పినపెద్ద, విద్యావంతుడు, కన్నమనీడు, గ్రామ పెద్దలతో కలిసి ముడుపు కట్టు కార్యక్రమాన్ని చేపట్టారు. డిసెంబరు రెండున జరిగే నాగ వాసాలు పునఃప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా మొదట జరిగే కార్యక్రమంగా ముడుపులు కట్టు ఆచార సాంఘ్యాన్ని మొదలు పెట్టారు. కోవూరు చెన్నకేశవ స్వాములకు, రామలింగాపురం చెన్నకేశవ స్వాములకు, గ్రామ పోతురాజు స్వామికి పది గ్రామాల ఆచారస్తులకు ఈ ముడుపులను అందించి వర్తమానం చేరవేయనున్నారు. దేవుళ్లు, ఆచారస్తుల తోపాటు పట్టణ పరిసర ప్రాంతాలలోని అంకమ్మ తల్లి ఆచార గ్రామ దేవరలు ఇరవై ఐదు దేవర ఇళ్లకు కబురు ముడుపులను పంపనున్నారు. పోతురాజు స్వామి, చెన్నకేశవ స్వామి ఆచార వంతులైన కన్నమనీడు రాధయ్యలచే నిన్న ఆదివారం నుండి కబురు ముడుపులను పంపించనున్నట్టు గ్రామ దేవతల వారసత్వపు ధర్మకర్త దివి లింగయ్య నాయుడు తెలిపారు. కార్యక్రమంలో పిడికిటి వెంకటేశ్వర్లు, మాదాల మాల్యాద్రి, ఆచార పినపెద్ద కోవూరు విష్ణు, ఆచార విద్యావంతుడు గొట్టిముక్కల గోవర్ధన్ మరియు పూజారులు పోతురాజు, రామరాజు చేబ్రోలు శ్రీనివాసరావు, మంగపాటి శ్రీను, సాధు మాధవ, కూనం మాధవరావు, తొట్టెంపూడి వేణు, గుర్రం మాల్యాద్రి, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు అందజేస్తున్న దృశ్యం

నిత్యావసర వస్తువులు వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట

మండలంలోని నాగులవరం గ్రామస్తులు కాంద్ర గంగినాయుడు కుమారుడు కాంద్ర సతీష్, సతీష్ నాయడు యవనేస్తం తరపున భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రానికి రూ.15వేలు విలువ చేసే నిత్యావసర వస్తువులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆదరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ సింహాద్రిరావు మాట్లాడుతూ సతీష్ నాయుడు ఆదరణ కేంద్రంలోని అనాథలను గుర్తించి వారికి సహాయం అందజేయడం ప్రశంసనీయమన్నారు. రెండు సంవత్సరాల 7 నెలలు కాలంగా ఇచ్చిన హామీ ప్రకారం క్రమం తప్పకుండా నిత్యావసర వస్తువులను అందజేయడం సామాన్యమైన విసయం కాదని, సతీష్ నాయుడు లాంటి వారు సమాజానికి అవసరమన్నారు. ప్రతినెలా 1వ తేదీన తాము అడుగకుండానే సహాయం చేసే వ్యక్తికి ఆదరణ కేంద్రం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆదరణకేంద్రం వ్యవస్థాపకరాలు, ఎస్ వి పాలెం మాజీ సర్పంచ్ కట్టిపల్లి భవాని, యువనేస్తం సభ్యులు బాపట్ల వెంకటపతి, ప్రత్యూష్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

ప్రజాశక్తి-కొండాపురం: టంగుటూరి కలికివాయి బిట్రగుంట సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సాయిపేటకు చెందిన యువకుడు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. బంధువులు తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన పాలకుర్తి వాసు (21) సంవత్సరాలు టంగుటూరులో ఐస్ ఫ్యాక్టరీలో పనిచేసుకుంటూ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ చదువుకుంటు న్నాడని తెలిపారు. దీపావళి సెలవులు కావడంతో సాయిపేటకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగిందన్నారు. బైక్‌లో వస్తున్న అతను ఎదురుగా ఉన్న లారీని మోటార్ సైకిల్ అదుపుతప్పి ఢీకొనడంతో రోడ్డుపైన పడి తలకు ఎనుక భాగాన బలమైన దెబ్బలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు. వాసు మరణంతో ఆ కుటుంబం అనాథలయ్యారని గ్రామస్తులు తెలిపారు. అందరితో కలిసిపోతూ ఉండే వాసు మరణం గ్రామంలో అందరిని కలచివేసింది. ఆయన మృతదేహాన్ని సాయంత్రం 7గంటలకు స్వగ్రామమైన సాయిపేటకు పోస్టుమార్టం అనంతరం తీసుకువచ్చారు.